



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 21 మే 2025 పేజీలు 8




# కలెక్షన్‌పై కన్నేసిన జనసేన

విజయవాడ మున్సిపల్ కమిషనరేట్‌లో ఆదాయం వచ్చే మార్గాలపై కూటమిలో ఓ పార్టీ కన్నేసిందా.... కూటమిలో మేము కూడా భాగస్వాములం కాబట్టి అధికారులను బెదిరిస్తున్నారా.... అనధికార నిర్మాణాల ప్రాంతాల్లోనూ దగ్గరుండి మరీ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ అడ్డగోలుగా బెదిరింపులకు దిగుతున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన డివిజన్ నేత వసూళ్ళ భాగోతం వెలుగులోకి రావడంతో అవాక్కవుతున్నారు ఓ ప్రాంతంలోని వాసులు. ఇంతకీ కూటమిలో పార్టీ ఏంటి.. విజయవాడలో ఏంటా డివిజన్.. ఎవరా నేత అనేదేగా అతనే జనసేన కీలక నేతకు అత్యంత సన్నిహితుడు...

వివరాల్లోకి వెళితే..

- స్క్రూబ్రిడ్జి టూ రామలింగేశ్వర నగర్ కరకట్టలో మనల్ని ఎవడ్రా ఆపేది
- జనసేన డివిజన్ అధ్యక్షుడి వసూళ్ళ భాగోతం
- అనధికార నిర్మాణాలను ప్రోత్సహిస్తూ పైసా వసూల్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కృష్ణలంక స్క్రూబ్రిడ్జి నుంచి రామలింగేశ్వర్ దేవస్థానం వరకు ఎవరైనా దుకాణాలు కాని భవనాలను కాని నిర్మాణాలు చేపలదలిచారా. అయితే ముందుగా జనసేన డివిజన్ అధ్యక్షుడిని ప్రసన్నం చేసుకోవాలంట..ఇదేంటి అనుకుంటున్నారా ఇదే అసలు ట్విస్ట్.. ఇప్పటిదాకా టౌన్ ప్లానింగ్ అధికారులపై స్థానిక డివిజన్ కార్పొరేటర్ల పెత్తనం ఉంటుంది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జనసేన నేతలు రంగంలోకి దిగారు. ఆదాయాన్ని పెంచుకునే విధంగా టౌన్‌ప్లానింగ్ అధికారులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్న ఆరోపనలు వినిపిస్తున్నాయి.

మిగతా 2లో

జగ్గయ్యపేట, నందిగామలో రెండు వేల ఎకరాల్లో..

# ఇండస్ట్రియల్ పార్క్




**జగ్గయ్యపేట, మే 20, మేజర్ న్యూస్ :** పోలంపల్లి ఎత్తిపోతల పథకం, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నెలకొన్న సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో బడ్జెట్ రిలీజ్ అవుతుంది. అలాగే జగ్గయ్యపేటలో ప్రభుత్వ కళాశాలకు సంబంధించి డిపిఆర్ కూడా రెడీ అయిందని త్వరలో

మిగతా 2లో

- ఎత్తిపోతల పథకానికి నెలకొన్న సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో బడ్జెట్
- జగ్గయ్యపేటలో ప్రభుత్వ కళాశాలకు త్వరలో బడ్జెట్ మంజూరు
- జగ్గయ్యపేటలో నియోజకవర్గ స్థాయి మినీ మహానాడుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)
- పలు తీర్మానాలు ఆమోదం, నూతన కార్యవర్గానికి అభినందనలు
- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ ఆలపాటి,
- మినీ మహానాడులో ఘనంగా నెట్టెం జన్మదిన వేడుకలు

# ఒలింపిక్ పతకం సాధనే లక్ష్యం కావాలి

- వోల్గా ఆర్చరీ అకాడమీకి పీ4 స్ఫూర్తితో క్రీడా పరికరాలు
- మార్గదర్శిగా అమరావతి బోటింగ్ క్లబ్
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2



సమస్యను సానుభూతితో ఓపికగా ఆలకించి

# త్వరితగతిన పరిష్కరించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ విధానం

చీఫ్ గ్రీవెన్స్ అధికారి చిన్నారావు

వివరాలు 7లో...

కరెంటు స్తంభాల తయారీ కంపెనీలో..

# ప్రమాదం

- విద్యుత్ షాక్‌తో పొరుగు రాష్ట్రానికి చెందిన యువకుడు మృతి
- కంపెనీకి సంబంధించిన ఏ వివరాలు తెలియదంటున్న అధికారులు
- బాధితులకు న్యాయం చేసేవారెవ్వరు?

వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

## ఒలింపిక్ పతకం సాధనే లక్ష్యం కావాలి

**వోల్గా ఆర్చరీ అకాడమీకి పీ4 స్ఫూర్తితో క్రీడా పరికరాలు**

**మార్గదర్శిగా అమరావతి బోటింగ్ క్లబ్**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 20, మేజర్ న్యూస్ :** విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అం దించి.. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించి.. నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, పీ 4 విధానం స్ఫూర్తితో క్రీడా పరికరాలను అందించేందుకు ముందుకొచ్చిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వోల్గా ఆర్చరీ అకాడమీకి రూ. 1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని.. వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే ఒలింపిక్‌తో పాటు వివిధ అంతర్జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించే సత్తా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వోల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని.. ఈ నేపథ్యంలో బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, వోల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ సభ్యులు బీవీ రమణ, జిల్లా ట్రెజరర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాల తయారీ కంపెనీలో ప్రమాదం

**విద్యుత్ షాక్‌తో పొరుగు రాష్ట్రానికి చెందిన యువకుడు మృతి**

**కంపెనీకి సంబంధించిన ఏ వివరాలు తెలియదంటున్న అధికారులు**

**బాధితులకు న్యాయం చేసేవారెవ్వరు?**



**వత్సవాయి మే 20 మేజర్ న్యూస్ :** మండలంలోని చిట్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ఒక కరెంటు సిమెంట్ స్తంభాలు తయారీ చేసే కంపెనీలో విద్యుత్ షాక్‌తో పొరుగు రాష్ట్రానికి చెందిన నీరవ్ (20)అనే యువకుడు మంగళవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందినట్లుగా సమాచారం. అయితే ఆ ప్రమాదానికి సంబంధించిన పూర్తి సమాచారం అధికారుల దగ్గర లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎందుకంటే ఆ కంపెనీకి ప్రభుత్వ అనుమతులు కానీ యజమాని వివరాలు కానీ ఏ అధికారి దగ్గర లేకపోవడం గమనార్హం. కనుక కంపెనీ పేరు ప్రభుత్వ అనుమతులు యజమాని వివరాలు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మృతుడు స్థానికుడు కాకపోవడంతో ఎటువంటి ఘర్షణకు తావు లేకుండా పోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వత్సవాయి సబ్ ఇన్స్పెక్టర్ పి ఉమామహేశ్వరావు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. మృతుడి కుటుంబానికి కంపెనీ ద్వారా నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకుని బాధితుని కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# కలెక్షన్‌పై కన్నేసిన జనసేన





(మొదటిపేజీ తరువాయి)

తాజాగా స్క్రూ బ్రిడ్జి నుంచి రామలింగేశ్వర నగర్ వరకు కరకట్ట ప్రాంతంలోని ఎక్కడ అనధికార నిర్మాణం చేపట్టినా జనసేన నేతకు మామూళ్ళు ఇవ్వాల్సిందని ప్రచారం జరుగుతుంది. తాజాగా కరకట్ట దిగువున ఉన్న అనధికార నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులకు కొంత ముడుపులు చెల్లించి జనసేన నేతే కీలకంగా పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపధ్యంలో స్థానికంగా ఉన్న టిడిపి నేతలు సైతం అవాక్కవుతున్నారు. ఆనేత వసూళ్ళ భాగోతంపై జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శికి ఫిర్యాదు చేసిన ఆ జనసేన నేతనే వెనకేసుకొచ్చినట్లు ప్రచారం జరుగుతుంది.

### ఇసుక రవాణాలో కమిషన్

సాధారణంగా యనమలకుదురులో లారీల ఇసుక అక్రమ రవాణా నిషేధం. అయితే ఇదే అనువుగా తీసుకున్న సదరు జనసేన డివిజన్ నేత ప్రతి ఇసుక లారీ కి కొంత మేర డబ్బుల రూపంలో కమిషన్ తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ మార్గంలో అనధికారికంగా ఇసుక లారీల రవాణా నిషేధం.. కాని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రాంతంలో ప్రశ్నించాల్సిన జనసేన గడిచిని ఏడాది కాలంగా ప్రశ్నించకుండా ఉండిపోవడంతో వసూళ్ళ భాగోతం ఏ మేరకు ఉందోనన్న అనుమానాలు రేకెత్తిస్తున్నారు కరకట్ట ప్రాంత వాసులు.

### ఉదాసీనంగా టౌన్ ప్లానింగ్ అధికారులు

కరకట్ట దిగువున అనధికార నిర్మాణాలు చేపట్టకూడదని నియమ నిబంధనలు ఉన్నా టౌన్ ప్లానింగ్ అధికారులు రాజకీయ ఒత్తిళ్ళతో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా జనసేన డివిజన్ నేత చేపట్టిన ప్రతీ డీల్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు వెళ్ళాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా అక్కడ వైసిపి డిప్యూటీ మేయర్ ఉన్న ఏమైనా ఫిర్యాదు లు చేసినా బిల్డింగ్ ఇన్ స్పెక్టర్, సచివాలయ అధికారి సైతం డోంట్ కేర్ అన్నట్లుగా జనసేన నేత కే సపోర్ట్ చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ కరకట్ట దిగువున జనసేన నేత అక్రమ వసూళ్ళ భాగోతం పై ఆ పార్టీ నేతలు ఏ విధంగా స్పందిస్తారోనని వేచి చూడాల్సిందే....

# కార్మికులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి

**మైలవరం మినీ మహానాడులో తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్**



**మైలవరం మేజర్ న్యూస్ :** నియోజవర్గంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో " తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు " ఈరోజు మైలవరం పట్టణంలోని ఎస్ వి ఎస్ కళ్యాణ మండపంలో కిక్కిరిసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ - 3 ఇన్చార్జి రెంటపల్లి శ్యామ్ పాల్గొని కార్మిక తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని నిర్వీర్యం 1800 కోట్ల సంక్షేమ నిధు లను ఇతర పథకాలకు దారి మళ్ళించిన సంక్షేమ బోర్డును తిరిగి పునరుద్ధరించాలని, యువ గళం పాదయాత్రలో యువ నాయకుడు నారా లోకేష్ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీని అమలు చేయాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు అనంతరం ఈ తీర్మానాన్ని ఎన్ టి యు సి మైలవరం నియోజవర్గం అధ్యక్షులు బురుసు శివ బలపరిచారు.

# జగ్గయ్యపేట, నందిగామలో రెండు వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

(మొదటిపేజీ తరువాయి)



బడ్జెట్ కూడా మంజూరు కానుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం చిల్లకల్లు రోడ్డులో గల శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కృష్ణా జిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తోపాటు టీడీపీ శ్రేణులందరూ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ జన్మదినం సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆయన్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బర్త్ డే కేక్ కట్ చేసిన రఘురామ్ కు పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నియోజకవర్గంలో వార్డ్ ఇన్చార్జ్లు, వార్డ్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు అనుబంధ సంఘ నాయకుల పేర్లు ప్రకటించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆ తీర్మానాలకు ఆమోదం తెలపటంతో పాటు, నూత నంగా ఎన్నికైన వార్డ్ అధ్యక్షులు, ఇన్చార్జ్లు, ప్రధానకార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో త్వరలో స్వచ్ఛంధ్రా ప్రోగ్రామ్ ద్వారా నియోజకవర్గాన్ని పరిశ్రుభం చేయటం కోసం క్లీన్ ఆంధ్రప్రదేశ్లోలో భాగంగా డిపిఆర్ రెడీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం త్వరలోనే ప్రారంభం కానుందన్నారు. జగ్గయ్యపేటలో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయి. మరిన్నీ పరిశ్రమలు వచ్చి యువతకి ఉపాధి కల్పించడానికి జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల్లో రెండు వేల ఎకరాలు సర్వే చేయటం జరిగిందని, అక్కడ త్వరలోనే పెద్ద ఇండస్ట్రియల్ పార్క్ రాబోతుందన్నారు. వైకుంఠపురం- అమరావతి మధ్య కృష్ణా నదిపై బ్రిడ్జి వస్తే జగ్గయ్యపేట నందిగామ మరింత అభివృద్ధి బాటలో ముందుకు వెళుతుందన్నారు. సాగు నీరు-తాగునీరు సమస్య తీరుతుందన్నారు. రాజధాని అమరావతికి దగ్గరలోనే నందిగామ జగ్గయ్యపేట ఉండవల్ల అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో ఎన్నో కేసులు ఎదుర్కొని పార్టీ అధికారంలోకి రావటానికి కార్యకర్తల కృషే కారణమన్నారు. 43 సంవత్సరాల క్రితం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ టీడీపీ పెట్టి పెనుమార్పు తెచ్చారన్నారు. కూడు, గూడు, నీడ నినాదంతో పేదలను ఆదుకున్నారన్నారు బడుగు బలహీన వర్గాలకు అండగా, నీడగా టీడీపీ మారిందన్నారు. పేదరికం లేని సమాజం తయారు చేసేందుకు పీ4 వంటి వినూత్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం పరిశీలకుడు దొంతు చిన్న, జగ్గయ్యపేట టౌన్ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టీడీపీ నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్ట వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతారామయ్య, మేక వెంకటేశ్వరరావు, గంధ్రాయి ప్రసాద్, తోట నాగమల్లేశ్వరరావు, మన్నే కళావతి, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, అమ్మనబోయిన రాణి, కన్నబోయిన రామలక్ష్మి, షేక్ అన్వర్ లతో పాటు తదితర నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మచిలీపట్నం మినీ మహానాడులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రె పాటి గోపీచంద్ మంగళవారం సిడింబి అగ్రహారంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.మహానాడు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ ఒక పండుగ లాంటిదని, అలాంటి పండుగను ప్రతి నియోజకవర్గంలో మినీ మహానాడు ద్వారా పార్టీ శ్రేణుల కష్టసుఖాలు, ప్రజా సమస్యలపై, ఆ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి, సంక్షేమంపై కూడా పార్టీ కుటుంబ సభ్యులతో చర్చించుకుని పలు తీర్మానాలు చేసుకుని ఆ నియోజకవర్గాల తీర్మానాలను జిల్లా మినీ మహానాడులో కూడా జిల్లా సమస్యలు కూడా చర్చించుకుని,ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో నిర్వహించే మహానాడులో అన్ని నియోజకవర్గాల సమస్యలు తెలుసుకుని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. మహానాడులో భాగంగా మచిలీపట్నం నియోజకవర్గం మినీ మహానాడు బుధవారం మచిలీపట్నం నియోజకవర్గం సుల్తానగరం వద్దగల గోల్డ్ కన్వెన్షన్ హాలులో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందని, ఈ మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని పార్టీ శ్రేణుల కష్టసుఖాలు, మచిలీపట్నం నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంపై పార్టీ పెద్దల సమక్షంలో చర్చించుకుని పలు తీర్మానాలు చేసుకోవడం జరుగుతుందని, కావున మచిలీపట్నం, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ క్రమశిక్షణతో పాల్గొని గోల్డ్ కన్వెన్షన్ హాలును పసుపు మయం చేసి మంత్రి కొల్లు రవీంద్ర సారధ్యంలో జరిగే మన మచిలీపట్నం నియోజకవర్గం మినీ మహానాడును విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ గొర్రెపాటి గోపీచంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇమ్మా బత్తుల దిలీప్ కుమార్, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధుల సమక్షంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

**పెడన, మేజర్ న్యూస్:** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని పట్టణంలో ఎన్టీఆర్ అభిమానులు బ్రహ్మపురంలోనీ వైయస్సార్ కాలనీలో ఉన్న అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు అక్కడ ఉన్న వృద్ధులందరికి భోజన ఏర్పాట్లను నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఊటుకూరు సుధీర్ మాట్లాడుతూ సీనియర్ ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తితో ఎన్టీఆర్ హెల్పింగ్ ఫౌండేషన్ పేరుతో రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఇదే సేవా సంస్థ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమంది పేద ప్రజలకు సహాయం అందించినట్లు తెలిపారు. కొన్ని అనివార కారణాలవల్ల ఈ సేవా కార్యక్రమాలకు తాత్కాలిక బ్రేక్ పడిందని నేడు ఎన్టీఆర్ పుట్టినరోజుని పురస్కరించుకొని మరల సేవా కార్యక్రమాలను పునః ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడమట శివ, బాలకృష్ణ, రౌతుల పైడ్రాజు,గిరి, పరస జిజ్జుపండు,పరస నాని,బల్ల ప్రేమ్ రీబా, పవన్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం దేశవ్యాప్త సమ్మెకు సిఐటియు, వామపక్ష కార్మిక సంఘాలు పిలుపునివ్వగా అనుకోని పరిస్థితుల్లో సమ్మెను జులై 9వ తేదీకి వాయిదా వేశారు. సమ్మెకు సంఘీభావంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, అంగన్వాడి వర్కర్లు నిరసన ప్రదర్శన చేశారు. సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26, వేలు అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మొదలైన డిమాండ్లతో నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు ఏరియా నాయకురాలు ఏ నాగమణి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం శ్రీనివాసరావు, బందారు భూషయ్య, కార్పెంటర్ అసోసియేషన్ నాయకులు నాంచారయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వెంకట లక్ష్మి తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



చల్లపల్లి, మేజర్ న్యూస్ : కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వామపక్ష, కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం వామపక్ష, కార్మిక సంఘాల నేతలు, కార్మికులు చల్లపల్లి ప్రధాన సెంటర్లో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు అమలులోకి వస్తే సంఘం పెట్టుకునే హక్కు పోతుందన్నారు. కార్మికులు కష్టకాలంలో వినియోగించుకునే సమ్మెహక్కును కాజేయటం అత్యంత ప్రమాదకరమన్నారు. లేబర్కోడ్ల రద్దుతోపాటు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలనీ, ప్రభుత్వ సంస్థల ప్రవేటీకరణ ఆపాలనీ, స్కీమ్ వర్కర్లందరినీ కార్మికులుగా గుర్తించాలనీ, కాంట్రాక్ట్.. ఔట్ సోర్సింగ్ టెండర్ విధానాన్ని రద్దుచేయాలనీ, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లానేత జన్ను జగన్, సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, వ్యకాస అధ్యక్షుడు మేడేపల్లి వెంకటేశ్వరరావు, వృత్తిసంఘం జిల్లా నేత వాకా రామచంద్రరావు, తలారి నాగేశ్వరరావు, చల్లపల్లి గంగాభవానీ, మాచారం ఆదినారాయణ, వెనిగళ్ల వసంతరావు, గోళ్ల సాంబశివరావు, చోడాబత్తిన ఆదినారాయణ, అన్నారీలతోపాటు అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, ఆటోవర్కర్స్, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 105 రోజులుగా కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అశ్వరావు పాలెం శ్రీ కోదండ రామాలయంలో ప్రతిరోజు108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిరంతరాయంగా కొనసాగుతూ మంగళవారం నాటికి 105 రోజులు పూర్తి చేసుకున్నది. ఈ కార్యక్రమం 108 రోజులపాటు జరిగే విధంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీన ప్రారంభమై ప్రతిరోజు ప్రసన్నాంజనేయ స్వామి వారికి 11 రకాల పిండి వంటలు, గారెల దండలతో రోజుకి ఇరువురు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టి ఆ దిశగా పూజలు చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో ముగియనున్న హనుమాన్ చాలీసా పారాయణం చివరి రోజున ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనలు, లక్ష ఎనిమిది గారెలతో ప్రత్యేక అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు ఈ కార్యక్రమం అవధూతేంద్ర భక్తమండలి భజన సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## బ్రావియా కొత్త టెలివిజన్ సిరీస్‌తో కొత్త శకాన్ని ఆవిష్కరించిన సోనీ ఇండియా



**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ టీవీలను అప్‌గ్రేడ్ చేసుకోవాలనుకునే వారికి వినోద అనుభవాన్ని మెరుగు పరచడానికి రూపొందించబడిన 4కె అల్ట్రా హెచ్డి ఎల్ఈడి డిస్ప్లే సాంకేతికతను కలిగి ఉన్న బ్రావియా 2 2 సిరీస్‌ను సోనీ ఇండియా పరిచయం చేసింది. గూగుల్ టీవీతో అనుసంధానించబడిన ఈ టివి, వినియోగదారులు విస్తృత శ్రేణి యాప్‌లు, స్ట్రీమింగ్ సేవలు, లైవ్ టీవీ ఛానెల్‌లను సులభంగా యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది. సోనీ యొక్క కొత్త బ్రావియా 2 2 సిరీస్ 108 సెం.మీ (43), 126 సెం.మీ (50), 139 సెం.మీ (55), 164 సెం.మీ (65), 189 సెం.మీ (75) స్క్రీన్ పరిమాణాలలో అందుబాటులో ఉంది.

## కొత్త ప్రచార కార్యక్రమాన్ని ఆవిష్కరించిన 'వి'

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు దిగ్గజ టెలికం సంస్థ వి, 2024-25 ఆర్థిక సంవత్సరం ఆరు నెలల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా లక్షకు పైగా టవర్లను ఏర్పాటు చేసిన మైలురాయిని అధిగమించిన సందర్భంగా తమ కొత్త ప్రచార కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. తమ నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను భారీ స్థాయిలో వేగవంతంగా విస్తరించడం, పటిష్టపర్చుకోవడంలో 'వి' నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. నెట్‌వర్క్‌ను పటిష్టపర్చుకున్న విషయాన్ని సరికొత్తగా, ఆకట్టుకునే విధంగా తెలియజేసే దిశగా సరికొత్త నెట్‌వర్క్ అవతార్‌లు ది నెట్టీస్ తో 'వి' క్యాంపెయిన్ రూపొందింది. మొబైల్ టవర్స్ స్ఫూర్తితో యానిమేటెడ్ క్యారక్టర్లు ఇందులో ఉంటాయి. ఐపీఎల్ సందడి నెలకొన్న సందర్భంగా ఈ సీజన్‌లో అత్యుత్తమ ప్లేయర్లతో అత్యంత బలమైన టీమ్‌ను ప్రతిబింబించేలా ఈ అవతార్‌ల జట్టు ఉంటుంది.

## ఏపీలో ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించిన కింగ్‌ఫిషర్ బీర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** తయారీదారులు, వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, కింగ్‌ఫిషర్ బీర్ యొక్క నిరంతర లభ్యతను నిర్ధారించడానికి హీనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్) ఆంధ్రప్రదేశ్‌లో తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించింది. కంపెనీ కార్యకలాపాల విస్తరణ పై యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జోర్న్ కెర్స్టన్ మాట్లాడుతూ మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు, తక్కువ ఆల్కహాల్ పానీయాలకు అనుకూలంగా ఉండే నియంత్రణ మార్పులకు అనుగుణంగా ఈ విస్తరణ రాష్ట్రంలో యుబిఎల్ ఉనికిని మరింతగా విస్తరింప చేస్తుందన్నారు. పీక్ సీజన్లలో పెరిగే డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీని సిద్ధంగా ఉంచుతుందన్నారు. యుబిఎల్ ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో సొంత యాజమాన్యంలోని బ్రూవరీని నిర్వహిస్తోందని, దాని ప్రాంతీయ కార్యకలాపాలను మరింత విస్తరించటానికి సరఫరా చైన్ చురుకుదనాన్ని పెంపొందించడానికి కంపెనీ ఇలియోస్ బ్రూవరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి అదనపు సౌకర్యం నులీజుకు తీసుకొందని చెప్పారు. ఈ విస్తరించిన సామర్థ్యం దీర్ఘకాలిక వృద్ధికి తోడ్పడుతుందని, ఆంధ్రప్రదేశ్ అంతటా పంపిణీ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మా కార్యకలాపాలను విస్తరించడానికి తాము ఆసక్తిగా ఉన్నామని, మా వినియోగదారులకు వారికి ఇష్టమైన బీర్‌ను మరింత మెరుగ్గా అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రాలో మా ఉత్పత్తి విస్తరణ కింగ్‌ఫిషర్‌ను ఇష్టపడేవారి పట్ల మా బీర్ల పోర్ట్‌ఫోలియో పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సులభంగా లభించేలా అధిక-నాణ్యత కలిగిన, స్థానికంగా తయారుచేసిన బీరును అందించడానికి మేము అంకితభావంతో కృషి చేస్తున్నామన్నారు. ఈ కొత్త సౌకర్యం రాష్ట్రంలో తమ దీర్ఘకాలిక వృద్ధి ఆశయాలను పెంపొందించడంతో పాటు వినియోగాన్ని ప్రోత్సహించే ప్రాధాన్యత ఎంపికగా బీర్‌ను ఉంచడం ద్వారా బీర్ విభాగాన్ని రూపొందించడంలో యుబిఎల్ యొక్క విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఉంటుందని చెప్పారు.

## నెట్టెం రఘురాంకు జన్మదిన శుభాకాంక్షలు



**నందిగామ, మే 20, మేజర్ న్యూస్:** మండలంలో టీడీపీ నాయకులుఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం జన్మదినం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. రఘురాం జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యురాలు మన్నే కళావతి, టీడీపీ నాయకులు తోటనాగమల్లేశ్వరరావు, గడిపర్తి శ్రీనివాసరావు, ఉప్పుకొండూరు గురు ప్రసాద్, మల్లెడి ప్రసాద్,పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు

### ఇరాలి గ్రామంలో 20 వేల లీటర్ల తాగు నీరు



**కోడూరు మేజర్ న్యూస్:** వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఉచిత తాగునీరు సరఫరా చేశారు. మంగళవారం కోడూరు మండలం ఇరాలి గ్రామ ప్రజలకు 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.



## ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్మెంట్ చేయకపోవడం చాలా దారుణం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ గత ప్రభుత్వ హయాం నుండి కాలేజీలకీ ప్రభుత్వం ఫీజులు చెల్లించనందున కాలేజీలో విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీ యాజమాన్యం ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తెలుపుటవలన వేలకు వేలు ఫీజులు రుపంలో ఇప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించే స్థితిలో లేనందున విద్యార్థులపై చదువులకు ఇంజనీరింగ్, ఇతర కౌన్సిలింగ్ లకు వెళ్ళే అవకాశం కోల్పోతారు. విద్యా సంవత్సరం పోయే పరిస్థితి ఏర్పడింది కావున ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ వెంటనే తగు చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏపిసిసి డేలిగేట్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఉపాధ్యక్షుడు కోకా ఫణిభూషణ్ డిమాండ్ చేశారు.

## ఆడపిల్లల పట్ల వివక్షతను వీడండి



**పమిడిముక్కల మే 20 మేజర్ న్యూస్ :** ఆడపిల్లల పట్ల లింగ వివక్షత చూపకుండా మగపిల్లలతో సమానంగా చూడాలని పలువురు వక్తలు తల్లిదండ్రులకు సూచించారు. మండల కేంద్రమైన పమిడిముక్కలలోని అంగన్ వాడి కేంద్రంలో లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సంరక్షణ కార్యదర్శి డి. స్రవంతి మాట్లాడుతూ మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను కూడా చూడాలని కోరారు. విద్యా విషయంలోను, ఇతర సంపూర్ణ పోషణ విషయంలోనూ పలువురు తల్లిదండ్రులు వివక్ష చూపుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదు అన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని ఈ నేపథ్యంలో ఎటువంటి వివక్ష లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం డి.వెంకటలక్ష్మి, అంగన్ వాడి కార్యకర్తలు ఎస్. విజయనిర్మల, పి.వి.రమణ, పలువురు తల్లులు, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## వామపక్ష ఆధ్వర్యంలో వీరంకిలాకులో నిరసన



**పమిడిముక్కల మే 20 మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామ పక్షాల ఆధ్వర్యంలో పమిడిముక్కల మండలం వీరంకిలాకు సెంటర్లో మంగళవారం నిరసన ప్రదర్శన చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని, ఆశ వర్కర్ల జీతాలు పెంచాలని, కార్మికుల వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కోసూరు శివ నాగేంద్ర, ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు హేమలత రజనీకుమారి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు





**పామర్రు మే 20 మేజర్ న్యూస్ :** పామర్రులోని శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 23వ తేదీన విగ్రహ ప్రతిష్ట జరుగనుండగా అందుకు సంబంధించి బుధవారం నుండి కార్యక్రమాలు జరుగనున్నాయి. గ్రామానికి చెందిన తాడిశెట్టి పూర్ణయ్య, నాగేశ్వరరావు(పాము) వంశస్తుల సౌజన్యంతో సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా ఈనెల 21వ తేదీ ఉదయం ఏడున్నర గంటలకు గణపతి పూజతో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 23వ తేదీన ఉదయం 7.41 గంటలకు శిఖర, ధ్వజ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగనున్నాయి. శతాధిక విగ్రహ ప్రతిష్టాపకులు చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు నేతృత్వంలో ఈ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాలో విశేష సంఖ్యలో పాల్గొని ఈ ప్రతిష్ట మహోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. అలాగే 23వ తేదీన ప్రతిష్ట కార్యక్రమాల అనంతరం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# నందిగామలో సిఐటియు నిరసన ప్రదర్శన




**నందిగామ, మే 20, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా నందిగామ మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ కార్మికులు, ఆశ వర్కర్లు, మధ్యాహ్నం భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, స్కూల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికులు ర్యాలీగా బయలుదేరి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చుతుంది. కేంద్ర ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం కనీస వేతనం 26,000 కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ఇవ్వాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ రద్దు చేసి ఏజెన్సీలు ఇస్తానని చెబుతుంది. మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి.స్కూల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లు జీతాలు వెంటనే విడుదల చేయాలి.భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉండా క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలి. అంగన్వాడి, ఆశా కార్మికులు పని భారం తగ్గించాలి. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్లో పనిచేస్తున్న కార్మికులు పనిచేస్తున్న సమయంలో ప్రమాద జరిగితే ప్రమాద బీమా 10 లక్షలు వర్తించాలి.ఆశ, అంగన్వాడీలకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.గతంలో సమ్మె చేసిన సమయంలో సమ్మె కాలపు హామీలు వెంటనే అమలు చేయాలి.జులై 9 వ తారీకు దేశవ్యాప్తంగా పని మొత్తం బంద్ చేసి సమ్మెకు సన్నిద్ధం చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఖాసీం, మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు దాసవరపు సైదా, సలికేటి నరేష్, పుట్ట మాణిక్యం, గరికపాటి ప్రసాద్,మాడుగుల నాగరాజు, బేబీ, రుతుమ, ఆశా వర్కర్స్ నల్లాని నాగమణి, ఆదిలక్ష్మి, వనజ, ఆదూరి సుశీల మధ్యాహ్న భోజనం నాయుకులు, బిల్లింగ్ నాయకులు షేక్ హుస్సేన్, ఇంజనీరింగ్ కార్మికులు శ్రావణ్, కండెల శీను పరిమి రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాలకు నిలయంగా మారిన వెల్లంకి రహదారి

**వీరులపాడు, మే 20, మేజర్ న్యూస్:** మండలంలోని వెల్లంకి నుండి పల్లంపల్లి ఆర్ అండ్ బి రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. రహదారి పై కొద్దిపాటి వర్షము పడితేచాలు గుంతలులోనీరు ఉండటంతో ద్విచక్ర వాహనాలదారులు కాలినడకన వెళ్లేవారు ప్రమాదాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలిశర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమమును నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలిశర్మ కోరారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవమును పురస్కరించుకొని ఆ రోజున విశాఖపట్నం సముద్రం ఒడ్డున రాష్ట్రస్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారని, ఆ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు మే 21వ తేదీ నుంచి జూన్ 21 వరకు యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని నగరంలో నిర్వహిస్తున్నామని, రేపు ఉదయం నగరంలో ర్యాలీ, అనంతరం బ్యాట్మెంటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో కార్యక్రమం ప్రారంభిస్తామని, ముగింపు కార్యక్రమం మంగినపూడి బీచ్ లేదా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని,ఆ ప్రకారం కార్యక్రమం సజావుగా నిర్వహించేలా సమన్వయం చేసుకుంటూ సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామస్థాయి యోగాంధ్ర కార్యక్రమాలలో యోగాభ్యాసాలు వేయించేందుకు నైపుణ్యం కలిగిన శిక్షకులను 26 మండలాలకు గుర్తించాలన్నారు. జూన్ మాసంలో పాఠశాలలు, కళాశాలల పునప్రారంభం తర్వాత అక్కడ కూడా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఉదయం 6:30 గంటలకు నగరంలోని సాయిబాబా గుడి నుంచి ర్యాలీగా బయలుదేరి జిల్లాకోర్టు సమీపంలోని బ్యాడ్మింటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి సంబంధించిన జెండాలు, బ్యానర్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జెడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో యోగాంధ్రను విజయవంతం చేయాలి



**యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి : అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 20, మేజర్ న్యూస్ :** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనుందని.. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. యోగాంధ్రపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యోగా ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా సంబంధిత కార్యక్రమాలను నిర్వహించాలని, ఉద్యోగులు, సిబ్బంది కూడా కొంత సమయం పాటు యోగా సాధన చేయాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం.. ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యోగాంధ్రను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలి కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు అంకితమైన సైనిక సంక్షేమంలో భాగస్వాములు కండి



**సైనిక సంక్షేమ నిధికి సహాయం సామాజిక భాధ్యత..**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశం కోసం ఆహర్నిశలు సేవలు అందిస్తూ విధి నిర్వహణలో అటుపోట్లను ఎదుర్కొంటున్న సైనికుల సంక్షేమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించడం సామాజిక భాధ్యతగా భావించి విరాళం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. సైనిక సంక్షేమ నిధికి విరాళంగా కోస్టల్‌లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు అందించిన లక్ష రూపాయల చెక్కును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆయన ఛాంబర్‌నందు జిల్లా సైనిక సంక్షేమ అధికారి లెఫ్టినెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆహర్నిశలు పోరాడి అమర వీరులైన సైనిక కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కోస్టల్‌లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు సామాజిక భాధ్యతగా లక్ష రూపాయల విరాళాన్ని సైనిక సంక్షేమ నిధికి విరాళంగా అందించడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. దేశ రక్షణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధైర్యసహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఇటీవల పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా మన సైనికులు పోరాడిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నేడు మనం స్వేచ్ఛంగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం భారత సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణకి పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులకు, వితంతువు అయిన భార్యకు అనాథలైన పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి విరాళాలు అందించడం ద్వారా కొంత మేరకులోటు తీర్చగలిగే అవకాశం ఉంటుందన్నారు. సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి లెఫ్టినెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణ, కోస్టల్‌లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె.వి. మారుతిరావు, జిల్లా క్లస్టర్ హెడ్ టి. రామకృష్ణలు పాల్గొన్నారు.

## జూన్ 11న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ రెడ్ క్రాస్ సభ్యుల వార్షిక సర్వసభ్య సమావేశం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సిఎస్) జిల్లా బ్రాంచ్ వార్షిక సర్వసభ్య సమావేశం జూన్ 11వ తేదీ ఉదయం 11 గం జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరములో నిర్వహించడం జరుగుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సిఎస్) జిల్లా బ్రాంచ్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సిఎస్) కమిటీ నియమాలు 2017ను అనుసరించి ఎన్టీఆర్ జిల్లా బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులను అనగా చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కావున రెడ్ క్రాస్ సభ్యులు (పోషకులు /వైస్-పోషకులు/లైఫ్ సభ్యులు/లైఫ్ అసోసియేట్లు) తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావలసినదిగా కోరడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ అధ్యక్షులు, కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

**ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేయాలి**

**క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 20, మేజర్ న్యూస్ :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-పీఎన్ డీటీ) చట్టాన్ని ఉల్లంఘిస్తే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని.. సమన్వయ శాఖల అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ-సరోగసీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్ హాజరైన సమావేశంలో కమిటీ చైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించిన తొమ్మిది దరఖాస్తులను, మూడు రెన్యువల్ దరఖాస్తులను, నాలుగు క్యాన్సిలేషన్ దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది. అదేవిధంగా ఏఆర్‌టీ లెవెల్-1 కేటగిరీకి సంబంధించిన రెండు దరఖాస్తులు, ఏఆర్‌టీ లెవెల్-2 కేటగిరీకి సంబంధించిన రెండు దరఖాస్తులతో పాటు సరోగసీ క్లినిక్‌కు సంబంధించి ఒక దరఖాస్తుకు కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, రెన్యువల్‌కు, మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే కమిటీకి నివేదించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మీ, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, ఎన్‌హెచ్ఎం డీపీఎంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల దాడులు,దౌర్జన్యాలు తగ్గలేదు



**మెజార్టీ వున్న పార్టీకే చైర్మన్ పీఠం దక్కుతుంది**

**తిరువూరు ఘటన పై స్పందించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**జగ్గయ్య పేట మేజర్ న్యూస్ :** తిరువూరులో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిష్పక్షపాతం జరగాలి. అధికారంలో వున్న తమపై ఇంకా వైసీపీ నాయకుల దాడులు, దౌర్జన్యాలు తగ్గలేదంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ తిరువూరు ఘటన పై మీడియాతో మాట్లాడారు. తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికను అడ్డుకునేందుకు విజయవాడ నుంచి రౌడీమూకలతో బయలుదేరిన విజయవాడకి చెందిన వైసీపీ గుండాను ఎ.కొండూరు మండలం రేపూడి ప్రాంతం దగ్గర తెలుగుదేశంపార్టీ నాయకులు అడ్డుకుని పోలీసులకు అప్పగించటం జరిగిందన్నారు. తాము ఎక్కడ కౌన్సిలర్లు అడ్డుకోలేదన్నారు. క్యాంప్ రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసన్నారు. ఎన్నికలు సజావుగా జరగాలన్నదే తమ కోరిక అంటూ ప్రశాంత వాతావరణంలో తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగుతాయన్నారు. మెజార్టీ ఎక్కువ ఏ పార్టీ వుంటే ఆ పార్టీ చైర్మన్ పీఠం దక్కించుకుంటుందన్నారు. వైసీపీకి బలం వుంటే ఎందుకు క్యాంప్ రాజకీయాలు నడిపారో సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు.

## మానసిక వికలాంగుల పిల్లల పునరైక్యంలో మరో విజయవంతమైన మానవీయ ప్రవర్తన



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నాలుగు సంవత్సరాల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్పూర్ జిల్లా నుండి షేక్ కరీం,, సంవత్సరం క్రితం అన్నమయ్య జిల్లా నుండి కనుగొండ యువరాజు గుర్తుతెలియని పరిస్థితుల్లో మిస్ అయిన ఇద్దరు మానసిక వికలాంగ పిల్లలు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలోని నూతన్ జీవన్ బాలభవన్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో సంరక్షణకు పంపించబడ్డారు. ఈ రెండు కేసులలోగా పిల్లలు ఆధార్ కార్డులు కలిగి ఉన్నప్పటికీ, మానసిక పరిస్థితుల కారణంగా వారి బయోమెట్రిక్స్ (ఐరిష్, వేలిముద్రలు) సరిగా పనిచేయకపోవడం, అలాగే ఆధార్‌కు లింకైన మొబైల్ నంబర్లను గుర్తించలేకపోవడం వల్ల ఆధార్ డౌన్లోడ్ చేయడంలో అపారమైన సవాళ్లు ఎదురయ్యాయి. అయితే, ఎన్టీఆర్ జిల్లా డిసిపియు రక్షణ అధికారి సంస్థాగత సంరక్షణ రక్షణ అధికారి వానపల్లి దుర్గా ప్రసాద్, సంబంధిత చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ సహకారంతో నిబద్ధతతో పని చేసి, అవసరమైన ఆధారాలను సమకూర్చి వారి తల్లిదండ్రుల వివరాలను గుర్తించారు. తల్లితండ్రులకు సమాచారం ఇచ్చిన తరువాత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు వారిని అధికారికంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ మానవీయ విజయం మరోసారి డిసిపియు, చైల్డ్ కేర్ సిబ్బంది నిబద్ధతకు, శ్రద్ధకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇటువంటి విజయవంతమైన పునరైక్యాలు దేశవ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణకు మార్గదర్శకంగా నిలవాలని ఆశించదగినది అని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ కే సువార్త అన్నారు.

## అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**కోదూరు మేజర్ న్యూస్ :** నక్కవానిదారి గ్రామంలోని వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 4 వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు స్వామివారి ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసియున్నారు. ఈ కార్యక్రమానికి సుదీర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారిని అన్న సమారాధన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## ప్రమాదాలకు నిలయంగా పశువుల వైద్యశాల రహదారి



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు పశువుల వైద్యశాల రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది.. రహదారిపై నల్లమట్టి గుట్టలు ఉండటంతో ద్విచక్రవాహనదారులు కాలినడకన వెళ్లేవారు ప్రమాదాలబారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్:** జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం చల్లపల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ చిత్రాలతో కూడిన జెండాలను చేతబట్టుకుని ర్యాలీ చేశారు. బాణాసంచా పేల్చి సందడిచేయటంతోపాటు స్థానిక సాగర్థియేటర్లో యమదొంగ సినిమా ప్రదర్శన సందర్భంగా కేక్ కట్చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు కేక్ కట్చేయగా, కళాకారుడు బోలెం రామారావు పెద్ద ఎన్టీఆర్ వేషధారణలో అలరించారు. తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ తదితరులు పాల్గొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నేతలు ముమ్మనేని సన్నీ, ఉప్పాలస్వామి, ప్రమోద్ తారక్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## ఘనంగా ఆంధ్ర కేసరి వర్ధంతి కార్యక్రమం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగు టూరి ప్రకాశం పంతు లు వ్యక్తిత్వం విలువలు కలిగిన నాయకుడు టం గుటూరి ప్రకాశం పంతుల్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టంగుటూరి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాచవరపు ఆదినారాయణ, మాదివాడ రత్నారావు, కొండవీటి గోవిందు, గుంటూరు వినయ్, మెగావత్ గోపి పైడి పాముల బాబురావు, బచ్చు రాఘవయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేపు హనుమాన్ జయంతి వేడుకలు

### ముస్తాబవుతున్న ఆలయాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గాలిగోపురం ప్రాంగణంలో కొలువై యున్న శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు మంగళవారం తెలిపారు. వైఖానాస బహుళ దశమి గురువారం పర్వదినాన్ని పురస్కరించుకొని 22వ తేదీన హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. పోతరాజు భాస్కరరావు ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుండి పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహిస్తారు అన్నారు. ఉదయం 9 గంటల నుండి స్వామివారికి శత సహస్ర నాగవల్లి దళాక్షణ (తమలపాకుల పూజ) భక్తులు విరివిగా పూజలో పాల్గొనవచ్చని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేస్తారని చెప్పారు.

## పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులుగా సింహాద్రి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైయస్ఆర్సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా సింహాద్రి వెంకటేశ్వరరావు నియమితుల య్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాట్లు భాగంగా నియోజకవర్గ అధికార ప్రతినిధిగా సింహాద్రి వెంకటేశ్వరరావు గతంలో సేవలు అందించగా నూతన కమిటీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్నా రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామ గ్రామాన వైసీపీ నీ అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో జిల్లా వ్యాప్తంగా వైసీపీ సత్తా చాటుతామని, అధికార పార్టీ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ యోగా మాసోత్సవం ప్రారంభం నేపథ్యంలో ది.21.05.2025 తేదీన భవానిపురం పోలీసు స్టేషన్ పరిదిలోని పున్నమిఘాట్లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేయు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న నేపథ్యంలో మంగళవారం ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఇతర శాఖల అధికారులతో కలిసి భవానిపురం పోలీసు స్టేషన్ పరిదిలోని పున్నమి ఘాట్, పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేయు బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. అనంతరం భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు, ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ ప్రారంబోత్సవంలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.లు కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, సబ్ కలెక్టర్ చైతన్య, ఏ.డి.సి.పి. జి. రామ కృష్ణ, ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్, పశ్చిమ ఎ.సి.పి. దుర్గారావు, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో అత్యంత వైభవంగా మహానాడు - 2025

**గన్నవరం, మే 20, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం లోని ఏబి కన్వెన్షన్ హాల్ నందు గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు అధ్యక్షతన మహానాడు 2025 ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, కృష్ణాజిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రతిమకు పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 20 అంశాలతో తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, మహానాడు - 2025 - ఆమోదించిన తీర్మానాలు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆ ఘటనలో మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ అలాగే పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ 2025లో శత్రువులతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన భారత సైనిక దళానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబివృద్ధికి విశేషమైన సేవలు అందిస్తూ అసువులు బాసిన మండవ రమ్య కృష్ణ, తాళం సురేష్, కూచిపూడి సుబ్బయ్య (మాస్టారు), మరీదు గోవిందులు, మల్లాది సుదీర్, అద్దేపల్లి సంజీవ రాజు తదితరులకు నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులుకు ప్రగాడ సానుభూతి తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం. ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇప్పటివరకు 2 కోట్ల 67 లక్షల రూపాయలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు ఎక్కువ పరిశ్రమలు తరలివచ్చి అభివృద్ధి చేసేందుకు వీలుగా భూమి ధరలను గణనీయంగా తగ్గించి గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన విధానంలోనే పారిశ్రామికవేత్తలకు భూమిని కేటాయించేందుకు వీలుగా పాలసీ రూపొందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం. పోలవరం కుడికాలువ 137వ కి.మీ వద్ద బండారగూడెం నుండి ఏలూరు కాలువ 36వ కి.మీ కు గోదావరి జలాలను తీసుకువచ్చే లింక్ ఛానల్ కు సవరించిన అంచనాల ప్రకారం 32 కోట్ల నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఎకగ్రీవ తీర్మానం. నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లో 2.36 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు, అందులో భాగంగా గన్నవరం నియోజకవర్గం నాగార్జునసాగర్ ఎడమ కాలువలోని 60 వేల ఎకరాల ఆయకట్టుకు గోదావరి జలాలను తీసుకువచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకంకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం. గన్నవరం నియోజకవర్గనికి చెందిన దాదాపు 15 వేలమంది నిరుపేదలకు ఇళ్ళ స్థలాలను కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎదురుగా ఉన్న సుమారు 12.50 ఎకరాల్లో అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం. గన్నవరం మండల పరిధిలోగల బ్రహ్మలింగయ్య చెరువును వాటర్




రిజర్వాయర్ గా అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం. గన్నవరం నియోజకవర్గ పరిదిలోని ఏలూరు కాలువ పైన ఎనికేపాడు, రామవరప్పాడు, జక్కుల నెక్కలం గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైన మూడు బ్రిడ్జిలను నిర్మాణం చేసేందుకు నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం. బుడమేరు మెజర్ డ్రెయిన్ చానలైజేషన్ పనుల కోసం అవసరమైన భర్తీకి సంబంధించిన నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీని గ్రామ గ్రామంలో పటిష్టం చేస్తున్నామని, కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో సమాజంలో సమానత్వం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని రకాలుగా గన్నవరం నియోజకవర్గాన్ని విధ్వంసం వైపు నడిపించారని ప్రస్తుతం వాటి నుండి కోలుకొని పూర్వవైభవం దిశగా గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా గన్నవరంలోని వారి క్యాంప్ కార్యాలయాన్ని సంప్రదించినట్లయితే వారి సమస్యకు తగిన పరిష్కారం లభించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని మెజారిటీతో తనను గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బల హీన వర్గాలకు తెలుగుదేశం పార్టీలో అన్ని రంగాల్లో పెద్ద పేట వేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి వైపు గన్నవరం నియోజకవర్గాన్ని నడిపిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, గూడవల్లి నరసింహారావు, మూల్పూరి సాయి కళ్యాణి, బొప్పన హరికృష్ణ, కొండేటి వెంకటేశ్వరరావు, కోనేరు నాగేంద్రబాబు, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణరావు, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డలి చిన్న రామారావు, కొలుసు రవీంద్రబాబు, పొదిలి లలిత, పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, కోనేరు సందీప్ పుట్టా సురేష్, కుందేటి చంద్రశేఖర్, వడ్డీల్లి లక్ష్మి, మొవ్వ వెంకటేశ్వరరావు, కొల్లా ఆనంద్, కానూరు యుగంధర్, అన్ని హరికృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, కలపాల కుమార్, చిన్నాల లక్ష్మీనారాయణ, కొమ్మారెడ్డి రాజేష్, గుల్లిపల్లి సందీప్, అరికట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యను సానుభూతితో ఓపికగా ఆలకించి

# త్వరితగతిన పరిష్కరించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ విధానం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సామాన్యుని సమస్యను సానుభూతితో ఓపికగా ఆలకించి పరిష్కరించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ విధానమని, జిల్లాలో పనితీరు మెరుగుపరుచుకుని ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంపొందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ చీఫ్ గ్రీవెన్స్ అధికారి చిన్నారావు అధికారులకు సూచించారు.మంగళవారం ఉదయం ఆయన ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కృష్ణాజిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ మీకోసం కార్యక్రమం,అర్జీల పరిష్కారం,ప్రజల్లో సంతృప్తి స్థాయి తదితర అంశాలపై జూమ్ ద్వారా శిక్షణతో పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిజిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల సంతృప్తి చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క అధికారి సామాన్యుని మాట వినిపించుకోవాలన్నదే ప్రభుత్వ విధానమన్నారు. సాటి మనిషి పైన కాస్త దయ, సానుభూతి చూపాలని పౌరులకు సేవ చేయడానికి మించినది ఏమీ లేదని స్పష్టం చేశారు.గతంలో కృష్ణాజిల్లా ప్రజా సమస్యల పరిష్కారంలో పనితీరు బాగుండేదని ప్రస్తుతం బాగా వెనుకబడిందన్నారు. సమస్యలు పరిష్కరించిన అర్జీదారులతో నేరుగా మాట్లాడటం జరుగుతుందని వారి సమస్య ఏ మేరకు పరిష్కారం అయిందో అభిప్రాయం అడిగి తెలుసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉంగుటూరు, గూడూరు మండలాల్లో ప్రజల సంతృప్తి స్థాయి చాలా బాగుందంటూ ఏ విధంగా ప్రజలతో మాట్లాడేవారో సంబంధిత తహసీల్దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే జిల్లా పౌరసరఫరాల అధికారి పని తీరు కూడా చాలా బాగుందని పేర్కొంటూ డీఎస్ఓ పార్వతితో ఎలా సాధించగలిగారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారంతా అర్జీదారులతో ఎంతో ఓపికగా సానుకూలంగా మాట్లాడి వారి సమస్యను తెలుసుకుని సావధానంగా సమాధానం చెప్పడం వల్ల అది సాధ్యమైందని వారు సిజిఓకు వివరించారు.ఏ అధికారైన తమ వద్దకు అర్జీదారుడు వచ్చినప్పుడు తాము ఎంత పని వత్తిడిలో ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా కొంత సమయం వారికి కేటాయించి మాట్లాడినప్పుడు ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. విచారణకు వెళ్లే కింది స్థాయి ఉద్యోగులు అర్జీదారులతో ఏం మాట్లాడుతున్నారో సంబంధిత శాఖ పరిష్కార అధికారికి తెలియడం లేదన్నారు. ఆ ఉద్యోగులు సావధానంగా మాట్లాడకపోవడం వల్ల సమస్య ఉత్పన్నం అవుతుందన్నారు. అటువంటి చిన్న చిన్న తప్పులు జరుగుతున్నాయని,లోపాలు ఉంటున్నాయని వాటిని సరిచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అర్జీదారులతో ప్రేమాభిమానంతో మాట్లాడాలని ఇకనైనా ఉద్యోగులలో మార్పు రావాలన్నారు. ముఖ్యంగా అర్జీదారులకు వీలున్నంతవరకు సహాయం చేసే విధంగా పనిచేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో ఉన్నతాధికారులు వారికి సంబంధించిన అర్జీలు ఎలా పరిష్కరిస్తున్నారో సరిగా ఆడిట్ చేయకపోవడం వల్లనే ప్రజల్లో సంతృప్త స్థాయి తగ్గిపోవడానికి కారణం అవుతూ ఉందన్నారు. కృష్ణాజిల్లాలో తోట్లవల్లూరు, అవనిగడ్డ, నాగాయలంక, పెనమలూరు, నందివాడ తదితర మండలాల్లో ప్రభుత్వ పాలనపట్ల ప్రజల్లో అసంతృప్తి స్థాయి ఎక్కువగా ఉందన్నారు. అక్కడ మండల ప్రత్యేక అధికారులను చొరవ చూపి మండలాధికారుల పనితీరులో మార్పు వచ్చేలా చేసి ప్రజల సంతృప్తి సాయి పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఏ పనైనా చేయగలిగితే వెంటనే చేయాలని లేని పక్షంలో ఎందుకు వీలు కాలేదు కారణాలు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ అర్జీదారునికి తెలియజేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలు మండలాల పనితీరు ఎలా ఉందో విశ్లేషణ నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేస్తున్నామన్నారు. మరల వచ్చే నెల ఇదే తేదీన సమీక్షిస్తామని ఆలోగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పనితీరులో మార్పు తెచ్చుకొని ప్రజల్లో సంతృప్త స్థాయిని పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు.జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ చాలా ప్రభుత్వ శాఖల్లో పనితీరు సరిగా లేదని ప్రజల్లో సంతృప్తి స్థాయి చాలా తక్కువగా ఉందని ఇకనైనా పనితీరు మార్చుకొని ప్రజల్లో సంతృప్త స్థాయిని మరింత పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులతో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నేరుగా కాల్ సెంటర్ 1100 నెంబర్ నుండి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారని దాని విశ్లేషణ ఆధారంగా ప్రభుత్వ శాఖల అధికారులకు ర్యాంకింగ్ ఇస్తున్నారన్నారు. ఇకనైనా ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందించి వారితో సానుకూలంగా మాట్లాడి అర్జీల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో ప్రజల సంతృప్తి స్థాయి చాలా కీలకమని అన్నారు మండలాల్లో పరిపాలన విధానం బాగాలేదని ప్రజలు చెబుతున్నట్లు నివేదికలు అందుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే జూన్ మాసం 12వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తామని చెప్పారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఏ మేరకు అమలవుతున్నాయి, ప్రజల సమస్యలు పరిష్కారంలో మీకోసం కార్యక్రమం ఏ మేరకు సేవలు అందిస్తోంది, ప్రజల సంతృప్తస్థాయి ఎంత మేరకు ఉంది అనే అంశాలను ముఖ్యమంత్రి పరిశీలిస్తారన్నారు. ప్రజల సంతృప్తి మేరకు వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయా లేదా అని విచారిస్తారన్నారు. ప్రజల సమస్యలు సానుకూలంగా పరిష్కారం అవుతున్నాయా లేదా ఏమైనా సమస్యలు ఉన్న చట్టపరిధిలో వీలుకాకుంటే ఆ విషయాలను ప్రజలకు సజావుగా వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేస్తున్నారా లేదా అనే విషయాలపై ఆరా తీస్తారన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నేరుగా అర్జీదారులకు ఫోన్లు చేయడం జరుగుతుందని ఇంటికి ఎవరైనా అధికారులు వచ్చారా లేదా విచారణ జరిపారా లేదా వారి పని పూర్తి అయిందా లేదా కాకుంటే అధికారుల స్పందన ఎలాగుంది అనే వివరాలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. విచారణకు వెళుతున్న కిందిస్థాయి ఉద్యోగులు అర్జీదారులతో సావధానంగా మాట్లాడటం లేదని కొంతమంది మరి అసభ్యకరంగా మాట్లాడుతున్నారని వారిలో సరైన స్పందన ఉండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.విచారణ ఉద్యోగులు వారితో మాట్లాడిన విషయాలను రికార్డు చేసి మరి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని, ఇకనైనా అధికారులు తమ పనితీరు, మాట తీరు, ప్రవర్తన మార్చుకొని సజావుగా నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరి సమస్యలు తీర్చలేమని ఆ విషయం సానుకూలంగా చెప్పాల్సి ఉందన్నారు. ముఖ్యంగా విచారణకు వెళ్లే కిందిస్థాయి ఉద్యోగులకు అర్జీదారులతో మర్యాద పూర్వకంగా ఎలా మాట్లాడాలో తర్ఫీదు ఇవ్వాలన్నారు.ఎక్కువగా పోలీసు, రెవెన్యూ శాఖలపై ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. అర్జీదారునికి అర్జీదారునితో నేరుగా మాట్లాడి వారి సమస్యను సానుకూలంగా తెలుసుకొని ఫోటో తీసుకోవాలని, అర్జీ పై తగిన చర్యలు తీసుకొని సమాధానం నేరుగా గాని, వీలుకానిపక్షంలో వాట్సఅప్ ద్వారా గాని పంపాలన్నారు. సమాధానం వారికి అందినట్లుగా రసీదు పొందాలన్నారు. ఒకవేళ పరిష్కరించిన అర్జీ మరల వచ్చినట్లయితే అందులోని తప్పులను గమనించి సరిదిద్దుకొని సరైన చర్యలు తీసుకుంటే ప్రజలలో సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు వారి కింది స్థాయి ఉద్యోగులు ఏ విధంగా సమస్యను పరిష్కరించారో ఒకసారి సంబంధిత అర్జీదారులతో మాట్లాడి తెలుసుకున్నాకనే వారికి సమాధానం పంపాలన్నారు.కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ మీకోసం కార్యక్రమం నిర్వహించినప్పుడు జిల్లా మండల స్థాయిలో డివిజన్ మండల స్థాయిలో ప్రజల నుండి అర్జీలు వస్తుంటాయని వాటితో పాటు ప్రజాప్రతినిధుల నుండి, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే ప్రజావేదిక నుండి, ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా అర్జీలు వస్తుంటాయన్నారు. అర్జీదారులు వచ్చినప్పుడు వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను ఎంతో ఓపికగా పూర్తిగా వినాల్సి ఉంటుందన్నారు. అర్జీదారుని స్థానంలో మనం ఊహించుకొని వారి బాధను మన బాధగా భావించి వారి సమస్యను పరిష్కరించాలన్నారు.సంబంధం లేని అర్జీ ఏదైనా ఒక ప్రభుత్వ శాఖ అధికారికి వస్తే కాలం వృధా చేయకుండా వెంటనే అది వారి పరిధిలో లేదని సంబంధిత అర్జీదారునికి తెలియజేయాల్సి ఉందన్నారు.కొంతమంది అధికారులు ఆన్లైన్లో వచ్చిన అర్జీలను సరిగా చూడటం లేదని వెంటనే వాటిని చూసి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.విచారణకు వెళ్లే అధికారి గాని ఉద్యోగి గాని సంబంధిత అర్జీదారునికి ముందుగా సమాచారం అందించాలని, విచారించాక అర్జీదారునికి అర్థమయ్యే రీతిలో తెలుగులోనే సమాధానం సంబంధిత విఆర్ఓ లేదా సచివాలయము సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది ద్వారా పంపాలన్నారు. వారు వేరే ప్రాంతాల్లో నివసిస్తున్నట్లయితే రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపాలన్నారు.ముఖ్యంగా పోలీసు శాఖ నుండి సమాధానాలు ఆంగ్ల భాషలో వస్తున్నాయని ఇకనుంచి తెలుగులో పంపేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఏదైనా అధికారికి అర్జీ వచ్చినప్పుడు అది వారి పరిధిలో పరిష్కారం చేయగలిగితే వెంటనే చేయాలని, చట్టపరిధిలో అర్హతలు లేక చేయలేకపోతే అందుకు గల కారణాలను వివరిస్తూ వారితో మాట్లాడి సమాధానం పంపాలన్నారుసంబంధిత అధికారికి తెలిసే ఏదైనా సమస్య పరిష్కారం కావాలని క్రింది స్థాయి ఉద్యోగులకు ఏమాత్రం అప్పగించరాదన్నారుఒకే విషయం పైన మరల అర్జీ పెట్టుకునే పరిస్థితి రాకుండా సమాధానం సరిగా సంబంధిత అర్జీదారునికి పంపాలన్నారు.ఈ జూమ్ శిక్షణ సమావేశంలో డీఎస్ఓ పార్వతి, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ వాణి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, పౌరసరఫరాల సంస్థ డిఎం శిరీష, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజా, డి ఆర్ డి ఎ పి డి హరిహరనాధు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నాగరాజు,మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డీఈవో రామారావు, ఆర్టిఓ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి విక్టర్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నందిగామ నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు

**ముఖ్యఅతిథి గా పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని**

**నియోజకవర్గంలోని పలు తీర్మానాలు ఆమోదం**



**నందిగామ, మే 20, మేజర్ న్యూస్:**నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం పట్టణ శివారు ఆర్ఎస్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు.ముందుగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎంపి కేశినేని శివనాథ్‌తోపాటు టిడిపి శ్రేణులందరూ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ జన్మదినం సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్, కూటమి నాయకులు ఆయన్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బర్త్ డే కేక్ కట్ చేసిన రఘురామ్‌కు పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపి కేశినేని శివనాథ్ ఆ తీర్మానాలకు ఆమోదం తెలపటంతో పాటు, నూతనంగా ఎన్నికైన వార్డ్ అధ్యక్షులు, ఇన్చార్జ్లు, ప్రధానకార్యదర్శులు,అనుబంధ సంఘాల నాయకులకి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం లో త్వరలో స్వచ్ఛంధ్రా ప్రోగ్రామ్ ద్వారా నియోజకవర్గాన్ని పరిశ్రుభం చేయటం కోసం క్లీన్ ఆంధ్రప్రదేశ్లో లో భాగంగా డిపిఆర్ రెడీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం త్వరలోనే ప్రారంభం కానుందన్నారు. జగ్గయ్యపేటలో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయి. మరిన్నీ పరిశ్రమలు వచ్చి యువతకి ఉపాధి కల్పించడానికి జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల్లో రెండు వేల ఎకరాలు సర్వే చేయటం జరిగిందని, అక్కడ త్వరలోనే పెద్ద ఇండస్ట్రియల్ పార్క్ రాబోతుందన్నారు. వైకుంతపురం– అమరావతి మధ్య కృష్ణా నదిపై బ్రిడ్జి వస్తే జగ్గయ్యపేట నందిగామ మరింత అభివృద్ధి బాటలో ముందుకు వెళుతుందన్నారు. సాగు నీరు–తాగునీరు సమస్య తీరుతుందన్నారు. రాజధాని అమరావతికి దగ్గరలోనే నందిగామ ఉండవల్ల అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో ఎన్నో కేసులు ఎదుర్కొని పార్టీ అధికారంలోకి రావటానికి కార్యకర్తల కృషే కారణమన్నారు. 43 సంవత్సరాల క్రితం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ టీడీపీ పెట్టి పెనుమార్పు తెచ్చారన్నారు. కూడు, గూడు, నీడ నినాదంతో పేదలను ఆదుకున్నారన్నారు బడుగు బలహీన వర్గాలకు అండగా, నీడగా టిడిపి మారిందన్నారు. పేదరికం లేని సమాజం తయారు చేసేందుకు పీ4 వంటి వినూత్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగదన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం పరిశీలకుడు బోసు, సభాధ్యక్షులు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మండల, పట్టణ అధ్యక్షులు కోగంటి బాబు, వీరంకి వీరస్వామి, మేకల సుధాకర్, కె శీను, ఏచూరి రాములతో పాటు తదితర నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలి






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షం పడుతున్న వేళ రోడ్ల పైన నీటి నిల్వలు ఉండకుండా సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా యం జి రోడ్డు, బెంజ్ సర్కిల్, నిర్మల స్కూల్ రోడ్డు, పినమనేని పాలిక్ లేని రోడ్డు, జమ్మి చెట్టు సెంటర్,లోయల కాలేజ్ రోడ్డు, లతా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోడ్, కండ్రిక ప్రాంతాలన్ని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షం వల్ల రోడ్ల పైన నీటి నిలువలు ఉన్న ప్రదేశాలన్నీ పర్యటించి తక్షణమే రోడ్డుపైన నీటి నిలువలు లేకుండా అధికారుల చర్యలు తీసుకోవాలని, ఏమినిటీ సెక్రటరీలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటేషన్ సిబ్బంది వర్షపు నీరు ఉన్న రోడ్ల దగ్గర వెంటనే చర్యలు తీసుకోవాలని అవసరమైన వాహనాలన్నీ ఉపయోగించి నీటిని తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాలలో గ్రేటింగ్ తీయించి వర్షపునీటి పారుదల నిరంతరంగా వెళ్లేటట్టు చూసుకోవాలని అన్నారు. వర్షం పడుతున్న సమయంలో రోడ్ల పైన నీటి నిల్వలు ఎక్కడగా ఎక్కువ ఉంటాయో తెలుసుకోవటానికి తామే స్వయంగా నగరం మొత్తం పర్యటించి, అధికారులతో తాను గమనించిన ప్రతి ప్రాంతాన్ని అక్కడ నీటి నిల్వలు ఉన్నాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని సిబ్బంది వెంటనే అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకుంటూ నీటిని తొలగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు. కండ్రిక వద్ద నుండి 33 తూములు వరకు జరిగిన డీసిల్టింగ్ పనులను, డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ పరిశీలించి, ఔటఫాల్ డ్రైన్‌లో ప్రవాహానికి ఎటువంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశాం..

- కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు
- ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా సమాచారమివ్వండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 20, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశామని.. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా.. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.




## ఎస్టేట్ విభాగంతో సమీక్ష

### ఎస్టేట్ ఆస్తులలో ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోండి : కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం సత్యనారాయణపురంలోగల సర్కిల్ 2 కార్యాలయంలో ఎస్టేట్ విభాగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్టేట్ విభాగంలో గల విజయవాడ నగరపాలక సంస్థ ఆస్తులైన కర్మల భవనాలు, స్వర్గపురి, కమ్యూనిటీ హాల్లు, కళ్యాణ మండపాలన్ని ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని దానికనుగుణంగా ఎస్టేట్ సిబ్బంది ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో ప్రస్తుతం ఉన్న ఎస్టేట్ ఆస్తులలో ఎటువంటి మరమ్మతులు ఉన్నాయో ఒక నివేదికను తయారుచేసి, ఇంజనీరింగ్ సిబ్బంది ఆ మరమ్మతులన్నీ పూర్తి చేసి, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఎస్టేట్ విభాగంలో ఉన్న ఆస్తులు ఉండాలని అన్నారు. ఫైర్ సిబ్బంది ఎస్టేట్ విభాగంలో గల నగర పాలక సంస్థ ఆస్తులన్నీ అగ్ని ప్రమాదాలకు గురికాకుండా ఫైర్ సేఫ్టీ మేజర్స్ ఉన్నాయో లేదో పరిశీలించి ఒక నివేదికను సమర్పించడమే కాకుండా నగరపాలక సంస్థ ఆస్తులన్నీ పూర్తిస్థాయిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పరికరాలని అమర్చాలని అధికారులను ఆదేశించారు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఇన్చార్జ్, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, జోనల్ కమిషనర్ ప్రభుదాస్ సూపర్డెంట్ ఇంజనీర్ వర్క్స్ పి. సత్యనారాయణ, ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్రల్ అభివృద్ధి కోసం త్వరలో సీఎంను కలవనున్నాం

### ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)




**విజయవాడ సెంట్రల్, మే 20, మేజర్ న్యూస్ :** సెంట్రల్ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు మహానాడు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావుతో కలిసి సీఎం చంద్రబాబునాయుడు కలవనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవ ర్గంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం సింగ్ నగర్‌లోని షాదీఖానాలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు.

ముందుగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సెంట్రల్ నియోజకవర్గంలో డివిజన్ ఇన్చార్లు, అనుబంధ సంఘ నాయకుల పేర్లు ప్రకటించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆ తీర్మానాలకు ఆమోదం తెలపటంతో పాటు,సెంట్రల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్లు, ప్రధానకార్యదర్శులు,అనుబంధ సంఘాల నాయకులకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యే బొండా ఉమా నేతృత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో అంతకు మించిన అభివృద్ధి జరగబోతుందన్నారు. సింగ్ నగర్ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు మరో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే బొండా తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గుణదల దగ్గర ఉలవచారు వంతెన దగ్గర ఆగిపోయిన 1 నెంబర్ ఆర్వోయుబి, డాన్ బోస్కో స్కూల్ దగ్గర 316 నెంబర్ ఆర్.వో.బి పనులకి సంబంధించి రైల్వే బోర్డ్ అనుమతి సాధించినట్లు తెలిపారు. ఈ విషయాలపై ఈ సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పనులు వేగవంతం చేసేందుకు మహానాడు తర్వాత కలవనున్నట్లు తెలిపారు. టీడీపీ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందన్నారు. ప్రజల సంక్షేమం ఓ వైపు..మరోవైపు రాష్ట్ర అభివృద్ధి తో తనదైన ముద్ర వేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే నియోజకవర్గంలోనూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు కష్టపడి పనిచేసి సెంట్రల్ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా చేయాలన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో జరిగే నియోజకవర్గ స్థాయి మినీ మహానాడులో ముందుగా సెంట్రల్ నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు హాజరుకావటం సంతోషంగా వుందన్నారు.. ప్రతిపక్షంలో వున్న సమయంలో ప్రజల సమస్యలపై పోరాటం చేస్తే....అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999